# దేహాన్ని పలుకనిద్దాం

దేహాన్ని నమ్మండి. దానినే పలుకనివ్వండి. నాదు నిజాలు మీదు చెవి రాంధ్రల్లో హూంకరించేలా, బిత్త్వరపాటుకు తావులేని స్పష్టతతో, జగమంతా వినిపించెంత బిగ్గరగా.

దేహాన్ని పలుకని, దానినే సంకల్పించని. తగవులను, ఆటుపోట్లను నొప్పులమీరి తనలో దాచుకున్న ఆ రొమ్మును, తనవొంటి బంధిఖానానుంచి బయటపడి.

దేహాన్నే పలుకని, ఆ శారీరక సంక్లిష్ఠను, సంసాయంలేని గాంభీర్యంతో. పాచనిపించే ఆ పాత గుడ్డ గుంజుకున్న మరకల మాటున ఆ నెత్తుటి బొట్లను మొట్టమొదట దాచుకున్న తెల్లటి మారుగుల మాటున దాగివున్న నా దేహాన్ని పలుకని.

తరాల మీరిన గజగామినిని, మనసును పంచె ఆభూషితను,
కామమునుండి వెలువడి ప్రేమయను తొలి వేకువన ఉదయించి, పరిమలించే వెలలోనే
సంధ్యావాలి సమాప్తమైన ఆ ప్రాణాయడోలను, తలచి పాడనీ నా దేహాన్ని.

తానేరుగాని పరుపుపై, తెలియని వానికై, తన పచ్చని పరువమును పాన్పుగా విరిచే వింతనందు బాధను విస్తరించి పలుకనీ నా దేహాన్ని.

కని కోల్పోవుట లోని వేదనను, స్త్రిత్వంలో భాగమైన ఆ నెలసరి విసర్జనను, కడుపునుండి కాలిదాకా పాకే ఋతుక్రమ రోధను క్షణక్షణం సంఘర్షించి బ్రతికే ఈ స్త్రీ దేహాన్ని ఎలుగెత్తి పలుకని.

మీ మూఢులకు తెలియాగా; చేరచుటకిది దేహాముకాదని, అస్త్రమని. జీవిత జఠరాగ్నిని నిరంతరం సంధించు బ్రహ్మాస్త్రమని. ఈ దేహం పలికినది.